National Seminar on BIODIVERSITY CONSERVATION AND ECOLOGICAL RESTORATION ON 23 MAY 2022 PROF. V.S. RAJU Department of Botany, Kakatiya University was the resource person for this Seminar






# ప్రతి జీవి మనుగడ ముఖ్యమే



సదస్సులో మాట్లాడుతున్న వీఎస్ రాజు

**విద్యారణ్యపురి:** ప్రకృతిలోని పంచభూతాల సాక్షిగా ప్రతి జీవి మనుగడ ముఖ్యమేనని వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని కేయూ బాటనీ విభాగం రిటైర్డ్ ఆచార్యులు వీఎస్‌రాజు అన్నారు. సోమవారం హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ విభాగం ఆధ్వర్యంలో 'జీవ వైద్యం సంరక్షణ – ఆవరణ పునరుద్ధరణ' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో కన్వీనర్ బాటనీ విభాగం అధిపతి డాక్టర్ బి.విజయ్‌పాల్‌రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ బి.రమేష్, కో కన్వీనర్లు డాక్టర్ రాంబాబు, రమణరావు, డాక్టర్ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ సిటీ Tue, 24 May 2022
https://epaper.sakshi.com/c/68224614

మంగళవారం, 24 మే 2022 www.manak

# కేడీసీలో జాతీయ సదస్సు



హనుమకొండ,మే 23(మనకలం): అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ సందర్భంగా హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం జాతీయస్థాయి సదస్సును నిర్వహించారు. జీవవైవిధ్యం సంరక్షణ ఆరోహణ పునరుద్ధరణ అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ప్రధాన వక్తగా కాకతీయ యూనివర్సిటీ వృక్ష శాస్త్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు ప్రొఫెసర్ వివిఎస్ రాజు పాల్గొని, ప్రకృతిలోని పంచభూతాల సాక్షిగా ప్రతి జీవి మనుగడను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జీవవైవిధ్యం సంరక్షణ వలన ప్రకృతి విపత్కర పరిస్థితుల నుండి మానవాళికి ఉపశమనం ఉండగలదని అన్నారు. వాతావరణ మార్పులకు అవరోహణ పునరుద్ధరణ ప్రత్యేక మార్గమని సుదీర్ఘంగా ఉపన్యసించారు. సదస్సు కన్వీనర్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ బి.వి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణ మరియు దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి సుజాత, డాక్టర్ బి రమేష్ సదస్సు కన్వీనర్ వృక్ష శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ రాంబాబు, ఏ.రమణరావు డాక్టర్ కె ఓంకార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.